# ఇరాక్ వనితకు ప్లాస్టిక్ సర్జరీ

**ఖైరతాబాద్** : ఇరాక్‌లోజరిగిన బాంబు పేలుళ్లలో తీవ్రంగా గాయపడ్డ ఆదేశస్థురాలు సోఫియా మొహిముద్దీన్ (36) అనే మహిళకు హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో ప్లాస్టిక్ సర్జరీ చేసి ఛిద్రమైన ఆమె ముఖాన్ని సరిచేశారు. ఆమెకు అపోలో డాక్టర్ డెబరాజ్ సోమి దాదాపు తొమ్మిది గంటలపాటు కష్టపడి ఈ సర్జరీని పూర్తి చేశారు. బాగా ఛిద్రమైన చెంపలు, దవడ, బాగాలను కొత్త చర్మంతో అతికించినట్లు డాక్టర్ తెలియజేశారు. పేషెంట్ మొహిముద్దీన్ మాట్లాడుతూ తాను ముందుగా జోడాన్ అనే దేశంలో వైద్యం చేయించుకున్నప్పటికీ ఫలితం కానరాలేదని తెలిపింది. అనంతరం ఇరాక్ నుండి హైదరాబాద్ చేరుకున్నట్లు చెప్పింది. అమెరికా కంటే ఇక్కడ ఖర్చు చాలా తక్కువగా ఉందని ఆమె ఆనందం వ్యక్తం చేసింది.